

ఉష్ణోగ్రత
గరిష్ఠం 36.0
కనిష్ఠం 19.9



పల్లెచెల్కతండా సమీపంలో హద్దులు గుర్తిస్తున్న రెవెన్యూ అధికారులు

మేడిపల్లిలో ప్రశాంతంగా

భూ సర్వే

- రెండో రోజు హద్దులు గుర్తించిన అధికారులు
- పోలీస్ బందోబస్తు మధ్య కడీల ఏర్పాటు

యాచారం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిలో హద్దులు గుర్తించే ప్రక్రియ రెండో రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య హద్దులు గుర్తించి ఇనుప కడీలను నాటారు. ఆర్ఐలు రామకృష్ణ, మురళీకృష్ణలతో పాటు నలుగురు సర్వేయర్లు భూములను సర్వే చేశారు. ఏసీపీ కేపీవీ రాజు, సీఐలు కృష్ణంరాజు, జితేందర్‌రెడ్డిలు బందోబస్తును పర్యవేక్షించారు. పోలీసులు పల్లెచెల్కతండా రోడ్డులో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి అనుమానిత వాహనాలను తనిఖీ చేసి వదిలారు. ఈ సందర్భంగా పల్లెచెల్కతండా సమీపంలో సక్రూ, బాల్యానాయక్‌లకు నాలుగు ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. అందులో హద్దులు ఏర్పాటు చేయరాదని వారు అధికారులను వేడుకున్నారు. నాలుగు ఎకరాల సాగు భూమి ఉంటే కేవలం ఎకరానికి మాత్రమే పరిహారం ఇచ్చారని, మిగిలిన దానికి ఇవ్వలేదని కన్నీటిపర్యంతమయ్యారు. పూర్తి పరిహారం అందించడంతో పాటు ప్లాటు అందించాలని కోరారు. హద్దులను మాత్రమే గుర్తిస్తున్నామని, మీ భూమి జోలికి రావడం లేదని, ఈ విషయంలో ఆందోళన చెందరాదని డిప్యూటీ తహసీల్దారు కీర్తిసాగర్ రైతులకు సూచించారు.

సర్కారీ బడుల్లో

ఏఐ ఎంట్రీ

కృత్రిమ మేధతో విద్యార్థులకు పాఠాలు


ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఏటేటా అభ్యసన సామర్థ్యాలు తగ్గిపోవడం గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. స్టూడెంట్స్ విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు 'కృత్రిమ మేధ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ముందుగా ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5వ తరగతులు చదివే వారిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో పాఠాలు బోధించనున్నారు. విద్యార్థులు తెలుగు బాగా చదవడం, గణిత అంశాల్లో పట్టు సాధించేలా కృత్రిమ మేధ సాయంతో ఆకట్టుకునే విధంగా పాఠ్యాంశాలను రూపొందించారు.

- పఠనా సామర్థ్యాలు పెంచడమే లక్ష్యం
- చదువుల్లో వెనకబడిన వారికి ఉపయోగకరం
- ఉమ్మడి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 43 స్కూళ్ల ఎంపిక
- వచ్చే ఏడాది నుంచి ఏఐ ఒక సబ్జెక్టుగా బోధన
- రంగారెడ్డి జిల్లాలో 12 స్కూళ్ల ఎంపిక
- ఏప్రిల్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 43 స్కూళ్లను ఏఐ ద్వారా విద్యాబోధన చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. పైలెట్ ప్రాజెక్టును పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరుకు చెందిన ఏక్ -స్టెప్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. తమిళనాడు రాష్ట్రంలో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలిస్తుండగా, ఆ స్ఫూర్తితో తాజాగా మన రాష్ట్రంలో కృత్రిమ మేధ సాయంతో విద్యాబోధన కార్యక్రమం ప్రారంభించారు.

రంగారెడ్డి జిల్లాలో 12 స్కూళ్లు...

కృత్రిమ మేధ సాయంతో విద్యాబోధన చేసేందుకు రంగారెడ్డి జిల్లాలో మొత్తం 12 స్కూళ్లను ప్రభుత్వం ఎంపిక చేసింది. అందులో మొదటి విడతగా ఎంపీహెచ్ఎస్ కోకాపేట్, జడ్పీహెచ్ఎస్ పెద్దమంగళారం, జడ్పీహెచ్ఎస్ రెడ్డిపల్లి, అజీజ్‌నగర్, టంగుటూరు, నర్కూడ, తంగడపల్లి, రావిరాల, పెద్ద ఎల్కిచర్ల పాఠశాలలో మొదటి విడతగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ విద్యను ప్రారంభించింది. రెండో విడతగా కొత్తగా మరో మూడు స్కూళ్లను ఎంపిక చేసింది. జెడ్పీహెచ్ఎస్ కొత్తపేట్, మజీత్‌నగర్, జిల్లేలగూడ పాఠశాలల్లో ఇంటెలిజెన్స్ విద్యను అమలు చేయాలని నిర్ణయించింది. 50మంది విద్యార్థుల కంటే ఎక్కువగా ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లాలో 50 మందికి పైగా ఉన్న మిగతా 7వ పేజీలో...



వచ్చే ఏడాది నుంచి సబ్జెక్టుగా ఏఐ..

వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏఐ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ఒక సబ్జెక్టుగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రంగారెడ్డి జిల్లాలోని ఐదు ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసింది. మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్, సరూర్‌నగర్ మండల బహదూర్‌గూడ, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్, కేశంపేట మండలం కొత్తపేట్, గండిపేట మండలం కోకాపేట్ స్కూళ్లను ఎంపిక చేసింది. ఎంపికైన ఈ పాఠశాలల నుంచి ఒక్కో స్కూల్ నుంచి ఒక టీచర్, సీఆర్‌పీఎఫ్‌కి ఒక రోజు పాటు శిక్షణ ఏప్రిల్‌లో ఇవ్వనున్నారు. ఇందు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏఐ ప్రపంచాన్నే శాసిస్తుంది



ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని శాసిస్తుంది. విద్యార్థుల్లో పరిజ్ఞానం, నైపుణ్యాన్ని పెంచేందుకు ఏఐ విద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరం. సర్కార్ స్కూళ్లలో ఈ సారి ఏఐ విద్యను సబ్జెక్టుగా పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో ఇప్పటికే తొమ్మిది స్కూళ్లలో ఏఐ విద్యను అమలు చేస్తుంది. కొత్తగా మరో మూడు స్కూళ్లను కూడా చేర్చడం జరిగింది. వచ్చే విద్యాసంవత్సరం ఐదు స్కూళ్లలో ఏఐను ఒక సబ్జెక్టు బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి టీచర్లకు త్వరలోనే శిక్షణ ఇవ్వనున్నాం.

- సుశీందర్‌రావు, జిల్లా విద్యాధికారి, రంగారెడ్డి

అక్రమ అరెస్టులు

సరికాదు

యాచారం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పరిహారం చెల్లించకుండా భూములకు హద్దులు గుర్తించడం సరికాదని, దీనిని ప్రశ్నించిన రైతులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఫార్మాసిటీకి భూములు కోల్పోయిన రైతులకు ఇస్తామన్న 121 గజాల ఇంటి స్థలం ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. సమస్యలు పరిష్కరించకుండా విలువైన భూములకు రూ.16లక్షల పరిహారం ఇవ్వడం సరైందికాదన్నారు. ఫార్మాసిటీ రద్దు చేసి సేకరించిన రైతుల భూములను తిరిగిచ్చేస్తామని ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు.



వైభవంగా రథోత్సవం

షాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : షాబాద్ మండలం కొమరబండ గ్రామంలో శ్రీబుగ్గరామేశ్వర స్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామం నుంచి ఆలయం వరకు భక్తులు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తూ కోలాహలంగా ఆటపాటలతో రథాన్ని లాగారు. అదే గ్రామానికి చెందిన ఏశాల రామచంద్రయ్య కుటుంబ సభ్యులు ఆలయ ధ్వజ స్తంభానికి రూ.70 వేలు విలువ చేసే ఇత్తడి తొడుగును చేయించారు.

మైసిగండి రామాలయం ముస్తాబు
నేటి నుంచి బ్రహ్మోత్సవాలు
7

డూప్లికేట్ డాక్టర్లపై

వైద్యశాఖ కొరడా

ఆంధ్రజ్యోతి కథనంపై డీఎంహెచ్‌వో మెరుపు దాడులు

- షాద్‌నగర్‌లో పర్మిషన్‌లేని 4 క్లినిక్‌లు సీజ్
- పలు ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

షాద్‌నగర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌లోని నకిలీ డాక్టర్లపై జిల్లా వైద్యశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. పరిమితికి మించి వైద్యం చేస్తున్న నాలుగు ఆస్పత్రులను సీజ్ చేశారు. అలాగే కొన్ని రిజిస్టర్డ్ ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రతి ప్రైవేటు ఆస్పత్రిని సందర్శించి అందులో ఉన్న వైద్య పరికరాలను పరిశీలించారు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో గురువారం ప్రచురితమైన 'షాద్‌నగర్‌లో శంకర్ దాదాలు' కథనానికి డీఎంహెచ్‌వో డాక్టర్ బి. వెంకటేశ్వర్‌రావు స్పందించారు. శుక్రవారం ఉదయం షాద్‌నగర్ పట్టణంలోని ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వహిస్తున్న క్లినిక్‌లతో పాటు అనుమతులున్న ఆస్పత్రులపై మెరుపు దాడులు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కీర్తి పాలి క్లినిక్, ప్రజా వైద్యశాల, మనశ్విని క్లినిక్‌లతో

మిగతా 8వ పేజీలో...



షాద్‌నగర్‌లో ఓ ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

ఎమ్మెల్యే వద్దకు ఆర్ఎంపీల పరుగు

ఆర్ఎంపీలపై జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు దాడులు నిర్వహిస్తున్న సమయంలో ఆర్ఎంపీల సంఘం నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వద్దకు పరుగులు పెట్టారు. మీడియాలో తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని, వారిని కట్టడి చేయాలంటూ ఆర్ఎంపీలు చెప్పడంతో ఎమ్మెల్యే ఒకింత అసహనం వ్యక్తం చేశారు. 'మీడియాను శాసించే అధికారం నాకు లేదని, మీరంతా పరిమితికి లోబడి వైద్యం చేస్తే పేపర్లలో వార్తలు ఎందుకు రాస్తారని' తిరిగి ప్రశ్నించారు. దీంతో తమపై దాడులు జరగకుండా అధికారులను ఆదేశించాలని ఆర్ఎంపీలు ఎమ్మెల్యేను వేడుకోవడం కొసమెరుపు.

ప్రభుత్వ పాఠశాలల్లో

సోలార్

- అమేజాన్ సంస్థ గ్లోబల్ హెడ్ మెరీనా

కందుకూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం అమేజాన్ సంస్థ సోలార్ ప్యానల్ పరికరాలను ఏర్పాటు చేస్తుందని ఆ సంస్థ గ్లోబల్ హెడ్ మెరీనా పేర్కొన్నారు. మండలంలోని నేదునూరు ఉన్నత పాఠశాలలో అమేజాన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్ పరికరాలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసశర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కరెంట్ లేనప్పుడు ప్యానల్ పని చేస్తుందని, దీనికి తమ సంస్థ రూ.3.40 లక్షలు వెచ్చించి 4 కేవీ సామర్థ్యం గల సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యమ్నాయ, ఇంధన వనరుల ఉపయోగం, పర్యావరణ పరిరక్షణ గురించి ఆమె విద్యార్థులకు అవగాహణ కల్పించారు. అనంతరం మెరీనాను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమోజాన్ కార్యకర్త అభిషేక్, క్లస్టర్ హెడ్ విజయశర్మ, ఉపాధ్యాయులు సురేష్, వెంకటేష్, గ్లోరి, శాంతకుమారి, కౌసల్య పాల్గొన్నారు.

రోడ్డేసిన వారం రోజులకే

గోతులు దర్శనం

నిర్మాణం పూర్తికాకముందే భారీ వాహనాల రాకపోకలు

ధ్వంసమవుతున్న దారి.. పట్టించుకోని అధికారులు

కొత్తూర్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని రైల్వే గేట్ నుంచి కుమ్మరిగూడ గ్రామం వరకు బీటీ రోడ్డు వేసి వారం రోజులు గడవకముందే గోతులు దర్శనమిస్తున్నాయి. రోడ్డు నిర్మాణం పూర్తికాకముందే భారీ వాహనాలు తిరుగుతుండటంతో గుంతలు ఏర్పడుతున్నాయి. ఇటీవలే ఈ రోడ్డు నిర్మాణ పనులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. రోడ్డుపై ఒక లేయర్ బీటీ నిర్మించారు. అయితే ఈ ప్రాంతంలో భారీ గోదాంలు ఉండడంతో ప్రతీరోజు వందలాది భారీ వాహనాలు వచ్చి వెళ్తుంటాయి. పూర్తికాని బీటీ రోడ్డు మీదుగా భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో అక్కడక్కడ గోతులు ఏర్పడ్డాయి. ఇంకా రెండు లేయర్లు వేయాల్సి ఉన్నప్పటికీ భారీ వాహనాలు వచ్చివెళ్తుండటంపై కాంట్రాక్టర్‌తో పాటు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బీటీ రోడ్డు పూర్తయ్యే వరకు భారీ వాహనాలను అనుమతించవద్దని ప్రజలు కోరుతున్నారు.



భారీ వాహనాలను అనుమతించొద్దు



కొత్తూర్-కుమ్మరిగూడ బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అవి పూర్తయ్యే వరకు భారీ వాహనాలను అనుమతించొద్దు. డ్రైవర్లు భారీ వాహనాలను నడిపిస్తుండటంతో రోడ్డుపై గోతులు ఏర్పడుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించాలి.

కర్రొళ్ల సురేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్

మోదీ అప్రజాస్వామిక విధానంపై

కాంగ్రెస్ పోరుబాట

- సామాజిక న్యాయమే లక్ష్యం
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్

మహేశ్వరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : దేశంలో ప్రధాని మోదీ పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతోందని, సామాజిక న్యాయమే కాంగ్రెస్ ధ్యేయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ ఇన్‌చార్జి వినోద్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ పార్టీ కార్యాలయంతో పాటు మహేశ్వరంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్‌హాలులో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం, అంబేడ్కర్‌పై హోంమంత్రి అమిత్‌షాతో సహా పలువురు నేతలు అంతర్గతంగా దాడి చేస్తూ, దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని, దీనిపై కాంగ్రెస్ అధినాయకత్వం దేశవ్యాప్తంగా ఓ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో కులగణన చేసిన సీఎం రేవంత్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ్మారెడ్డి, కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, రఘుమారెడ్డి, రఘుపతి, కరుణాకర్‌రెడ్డి, యాదయ్య, కాకి ఈశ్వర్, అల్లెకుమార్, లాజర్, సుభాష్, జానకీరామ్, సమత పాల్గొన్నారు.



వరి పంట.. పచ్చగా పరుచుకునేనంట

ఇటీవల చాలా ప్రాంతాల్లో నీరందక వరి పైర్లు ఎండుముఖం పడుతున్నాయి. చేసేదేమీ లేక రైతులు వరి చేనుల్లో పశువులను మేపుతున్నారు. కానీ యాచారం మండలం నానక్‌నగర్‌లో వరి పైర్లు మాత్రం కనుచూపు మేర పచ్చగా పరుచుకొని కనువిందు చేస్తున్నాయి. కోనసీమ అందాలను తలపించేలా చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

యాచారం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి)

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి

చేవెళ్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్లలో పలువురు నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం హత్యాకాండకు తెగబడుతోందని, వందలాది మందిని ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేస్తోందని ఆరోపించారు. కాగర్ ఆపరేషన్‌ను నిరసిస్తూ ఈ నెల 8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఉదయం 11 గంటల నుంచి ప్రజా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

యువత క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య

కేశంపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): యువత చదువులతోపాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య సూచించారు. మండల పరిధిలోని లింగంధన గ్రామంలో శుక్రవారం వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి వంశి, నాయకులు రొల్లు రాఘురాములుగౌడ్, నరసింహ, యుగేందర్, శేఖర్, వెంకటేశ్వర్, శివచారి, యాదగిరి, అశోక్ ఉన్నారు.


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న అందె బాబయ్య

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర బీజేపీది

మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): బీజేపీది రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజలను సమానత్వం, సౌభ్రాతృత్వంతో చైతన్యవంతం చేశారన్నారు. 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ, రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీమ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ తీగల అనితారెడ్డి, మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్ కృష్ణానాయక్, డైరక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గౌడవెల్లిలో ముగ్గురిపై కుక్కల దాడి

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. శుక్రవారం ఇద్దరు వ్యక్తులపై దాడి చేసి గాయపరచగా, ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ బాలుడిపై దాడి చేసి కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కొద్ది రోజులుగా గ్రామంలో వీధి కుక్కల బెడద పెరిగిందని స్థానికులు తెలిపారు. ఒంటరిగా వీధుల్లో తిరగాలంటే వణుకు పుడుతుందని, గ్రామంలో కుక్కల బెడద నుంచి తమను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

సుల్తాన్‌పూర్‌లో తాగునీటి కటకట!

పరిగి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సుల్తాన్‌పూర్‌లో తాగునీటి సమస్యతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాన్ని ఇటీవల పరిగి మున్సిపాలిటీలో విలీనం చేసిన విషయం తెలిసిందే. మిషన్‌భగీరథ నీరు సరిగ్గా సరఫరా కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. అక్కడక్కడా లీకేజీ అయిన చోట నీటిని పట్టుకొని వెళ్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సుల్తాన్‌పూర్ తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.





వైద్యాధికారిగా కిరణ్‌కుమార్‌గౌడ్


వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కులకచర్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిగా పి.కిరణ్‌కుమార్‌గౌడ్ నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన వాజియోద్దీన్ పీజీ శిక్షణకు వెళ్లారు. ఆయన స్థానంలో పరిగిలో పని చేస్తున్న పి.కిరన్‌కుమార్‌గౌడ్ కులకచర్లకు వచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్. ఆంజనేయులు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి


పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

కొడంగల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి ఆకాంక్షించారు. స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ కే.శివకుమార్‌గుప్త, ఆనంద్‌రెడ్డి, మురారి, దాము, టి.శేఖర్, మునీర్, సంతోష్, భీములు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తైబజార్ వేలం @ రూ.10లక్షలు

తాండూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో శుక్రవారం తై బజార్, స్లాటర్ హౌస్, బీఫ్ షాపులకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటను ఇంచార్జి కమిషనర్ విక్రం సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తైబజార్‌ను తాండూరు పట్టణానికి చెందిన మొజెమ్ రూ. 10లక్షల 21,500లకు హెచ్ పాట పాడి దక్కించుకున్నారు. తై బజార్‌కు ముగ్గురు పోటీపడ్డారు. స్లాటర్ హౌస్ రూ. 61వేలలకు మజీద్ ఖురేషి దక్కించుకున్నారు. స్లాటర్ బీఫ్‌ను రూ. 53వేలకు అజీం ఖురేషి దక్కించుకున్నారు. ఈ వేలం పాట కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, ఇంచార్జ్ ఆర్‌ఐలు రమేష్, అశోక్ పాల్గొన్నారు.



మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు

వరంగల్ సభను విజయవంతం చేయాలి

వికారాబాద్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకులకు సూచించారు. శుక్రవారం ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్ మహేష్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వనిపల్లి శ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న బూర నర్సయ్యగౌడ్

బీజేపీ పటిష్టతకు పాటుపడాలి

- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

మన్సూరాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి అర్బన్‌లో ఏ ఎన్నిక వచ్చినా బీజేపీ అభ్యర్థులు గెలిచేలా పార్టీని పటిష్ఠం చేయాలని మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ రంగారెడ్డి అర్బన్ కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హెచ్‌సీయూ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై చేపట్టబోయే చలో హెచ్‌సీయూకి కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేస్తూ బీజేపీ పటిష్టతకు ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్‌జీ, బీజేపీ జాతీయ నాయకుడు పేరాల చంద్రశేఖర్ రావు, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, వంగా మధుసూదన్‌రెడ్డి, చింతల అరుణాసురేందర్‌యాదవ్, మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, కళ్లెం బాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధ్యాపకులు

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులు పూర్తికాగానే ఉద్యోగాల కోసం కాకుండా పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల అన్నారు. పోచారం మున్సిపాలిటీ, దివ్యానగర్, నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగు కళాశాలలో ఎంబీఏ విభాగంలో రెండు రోజులపాటు జరిగిన 'పరిశ్రమలు - అనుసంధానం' ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా, గొప్ప ఉద్యోగులుగా తీర్చిదిద్దడానికి కళాశాలలు మార్గనిర్దేశం చేయాలన్నారు. పరిశ్రమలకు కావాల్సిన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాలు కలిగిన విద్యార్థులకు మంచి అవకాశాలు వస్తాయన్నారు.

సర్కారీ బడుల్లో ఏఐ ఎంట్రీ

(ఐదో పేజీ తరువాయి)

పాఠశాలలలు పీఎస్, యూపీఎస్‌లు 410కి పైగా ఉన్నట్లు గుర్తించారు. కంప్యూటర్లు, ఇంటర్నెట్ సౌకర్యం, మైక్రో ఫోన్, హెడ్ ఫోన్లు ఉన్న స్కూళ్లలో విద్యార్థులకు ఏఐ ద్వారా విద్యను అందించనున్నారు. ఫండమెంటల్ లిట్రసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) ప్రకారం ఒకటో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, లెక్కల్లో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు చేయడం వంటి చతుర్విధ ప్రక్రియలను ఇప్పటికే నేర్పిస్తున్నారు. వీటికి తోడుగా ఎఎక్స్ఎల్ పేరుతో ఇంటెలిజెన్స్ విద్యను అందించనున్నారు. 3,4,5 తరగతుల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి కంప్యూటర్ ద్వారా విద్యను అందించనున్నారు. ఫస్ట్ లెవల్‌లో డిస్కవరిలో ఏఐ పిల్లల శక్తి సామర్థ్యాలు తెలుసుకునేందుకు కొన్ని ప్రశ్నలు అడుగుతుంది. దృశ్య, శ్రవణం ద్వారా జవాబు కూడ చెబుతుంది. కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యం లేని స్కూళ్లలో ఇప్పటికే టాబ్‌లు ఉన్నాయి. వాటి ద్వారా ఒక్కో పాఠశాలలో 8 మంది విద్యార్థులను గుర్తించి ఏఐ ద్వారా విద్యను అందించనున్నారు. ఇప్పటికే ఒక విడత కొంత మంది టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

వికారాబాద్‌లో 19 స్కూళ్లు

రెండు విడతల్లో వికారాబాద్ జిల్లాలో మొత్తం 19 ప్రాథమిక పాఠశాలలు ఎంపిక చేశారు. మొదటి విడతలో తాండూరు మండలంలో సాయిపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కొడంగల్ మండలంలో ప్రభుత్వ కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాల, పరిగి మండలంలో గడిసింగాపూర్, వికారాబాద్ మండలంలో పులుమద్ది, దోమ మండలంలో బొంపల్లి, కోట్‌పల్లి మండలంలో ఎన్నారం ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సాంకేతికత సాయంతో విద్యా బోధన ప్రారంభించారు. రెండో విడతలో దోమ మండలంలో గుమ్‌డాల్, ఐనాపూర్, దోమ ప్రాథమిక పాఠశాలలు, మోమిన్‌పేట్ మండలంలో టేకులపల్లి, మొరంగపల్లి, వెల్చాల్, ఏన్కతల, మోమిన్‌పేట్ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు, పెద్దేముల్ మండలంలో అడ్కిచర్ల, ఉరెంటి తండా, పెద్దేముల్, ఇందూరు తెలుగు, ఇందూరు ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలల్లో కృత్రిమ మేధ విద్యా బోధన కొనసాగుతోంది. మొత్తం 19 ప్రాథమిక పాఠశాలల్లో 1273 మంది విద్యార్థులు కృత్రిమ మేధ ఆధారిత విద్య నేర్చుకుంటున్నారు. ఏఐ విద్యా బోధనకు ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో 2 నుంచి 5 వరకు కంప్యూటర్లు, హెడ్‌సెట్లు, ఇంటర్నెట్ సదుపాయం కల్పించి కృత్రిమ మేధ సాయంతో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గతనెల 24న మొదటి విడతలో ఆరు ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను



ప్రారంభించి కృత్రిమ మేధతో విద్యా బోధన ప్రారంభించగా, మిగతా ప్రాథమిక పాఠశాలల్లో ఆ తర్వాత ప్రారంభించారు. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జనతానగర్, కొంపల్లి, ప్రగతినగర్, మల్లాపూర్, ఎల్లమ్మబండ, బహదూర్‌పల్లి పాఠశాలలో ఏఐ విద్యను అందించనున్నారు.

అభ్యసనం మెరుగు పడేలా....

ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగు పర్చేందుకు విద్యా శాఖ ఫౌండేషన్ లిట్రసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. 2027వరకూ ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం, సంఖ్యా భావనతో పాటు చతుర్విధ ప్రక్రియలు రావాలనేది లక్ష్యంగా నిర్దేశించుకున్నా.. ఆశించిన స్థాయిలో లక్ష్యాలు సాధించలేకపోతున్నారు. చదువులో వెనకబడిన విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగించుకునే దిశగా విద్యాశాఖ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం కొనసాగనుంది. కంప్యూటర్, ఇయర్ హెడ్స్, స్పీకర్‌తో పాటు కంప్యూటర్ లాగిన్ ఐడీ నంబర్ ఇచ్చారు. ఎక్స్‌స్టెప్‌లో ఫౌండేషన్ ఏఐ లెర్నింగ్ టూల్స్, అసిస్టెడ్ లాంగ్వేజ్ లెర్నింగ్ (ఏఎల్ఎల్), అసిస్టెడ్ మ్యాథమెటిక్ లెర్నింగ్ (ఏఎంఎల్) ఇన్‌స్టాల్ చేశారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా నేర్చుకున్న అంశాలను కంప్యూటర్ ముందు తప్పుగా చదివితే.. తప్పులకనుగుణంగా లోపాలను గుర్తిస్తుంది, జిల్లాలో ఎంపిక చేసిన ఆరు ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5 తరగతుల్లో కొనసాగుతున్న విద్యార్థుల్లో చదువుల్లో వెనకబడిన వారిలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా 5, 10, 20 మందిని ఒక్కో బ్యాచ్‌గా విభజించి ఒక్కో బ్యాచ్‌కు తెలుగు, గణిత అభ్యాసాలపై 20, 40 నిమిషాల వంతున కృత్రిమ మేధ పాఠ్యాంశాల బోధన ప్రారంభించారు. అభ్యాసానికి సంబంధించిన అంశాల్లో 70 శాతంపైగా సరైన సమాధానాలు సాధిస్తేనే మరో పాఠ్యాంశం నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతకంటే తక్కువగా మార్కులు వస్తే ఆ పాఠ్యాంశాన్ని మరోసారి అభ్యాసం చేయాల్సి ఉంటుంది. తరగతుల నిర్వహణను విద్యా శాఖ అధికారులతో పాటు ఏక్ -స్టెప్ సంస్థ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను మదింపు జేస్తారు. గతంలో కంటే విద్యార్థుల్లో సామర్థ్యాల పురోగతి ఆశించిన స్థాయిలో పెరిగాయా ? లేదా ? అనేది అంచనా వేయనున్నారు. తుది ఫలితాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర విద్యా శాఖకు నివేదిక అందజేయనున్నారు. పైలెట్ ప్రాజెక్టు వియవంతమైతే ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం .. అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ముస్తాబైన మైసిగండి రామాలయం

- నేటి నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు
- భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి
- 6న సీతారాముల పరిణయం.. రథోత్సవం

కడ్తాల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం కడ్తాల మండలంలోని మైసిగండి రామాలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. తెలంగాణలో భద్రాచలం తర్వాత ప్రభుత్వ లాంఛనాలతో మైసిగండి రామాలయంలో సీతారాముల పరిణయం జరుగుతుంది. ఏటా చైత్రశుద్ధ అష్టమి నుంచి శుద్ధ దశమి వరకు కోదండరామచంద్ర స్వామి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తారు. ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు సాగే వేడుకల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచే కాక హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, నల్గొండ, మెదక్, నిజామాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్ నగర్, యాదాద్రి, కరీంనగర్ తదితర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.



సీతారామచంద్రస్వామి మూలవిరాట్

వేసవి దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వేసవి దృష్ట్యా చలువ పందిళ్లు, ,తాగునీటి వసతి కల్పించారు. మండప దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు ఆలయానికి చేరుకునేందుకు వీలుగా కల్వకుర్తి, ఆమనగల్లు, హైదరాబాద్ నుంచి మైసిగండికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు



మైసిగండి రామాలయం

చేయనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు

భద్రాచలం మాదిరిగానే మైసిగండి రామాలయంలో ప్రభుత్వ లాంఛనాలతో సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. తెలంగాణ ప్రభుత్వం కల్యాణం రోజు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. కల్యాణానికి ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు హాజరు కానున్నారు.

బ్రహ్మోత్సవాల వివరాలు

మైసిగండి రామాలయంలో ఈనెల 5 నుంచి 7 వరకు కొనసాగే బ్రహ్మోత్సవాల వివరాలను ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ సిరోలి, ఈఓ స్నేహలత వివరించారు. 5న విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అఖండ జ్యోతి స్థాపన, ధ్వజారోహనం, హోమశాల ప్రవేశం, 6న శ్రీరామ నవమి సందర్భంగా మధ్యాహ్నం 12.30 గంటలకు సీతారాముల పరిణయ మహోత్సవం, సాయంత్రం 5 గంటలకు స్వామి వారి రథోత్సవం, 7న చక్రతీర్థం, పుష్కరస్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని సిరోలిపంతూ, స్నేహలత కోరారు.

అంతిరింతిరి కొండపై ప్రత్యేక ఏర్పాట్లు

ఆమనగల్లు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణ సమీపంలోని మాడ్గుల రోడ్డులోని అంతిరింతిరి కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం శ్రీరామ నవమి ఉత్సవాలకు ముస్తాబైంది. ఏటా ఈ ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలను కనుల పండువగా నిర్వహిస్తారు. ఈనెల 6న నిర్వహించే వేడుకలకు నిర్వాహకులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం ఉదయం 11.45 గంటలకు సీతారాముల కల్యాణం ఉంటుందని ఆలయ పూజారి పతంగి నాగఫణిశర్మ, నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రీరామ నవమి వేడుకల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ముస్తాబైన ఆంజనేయ స్వామి దేవాలయం



సమష్టి కృషితోనే ఉత్తమ అవార్డులు

- తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సమష్టి కృషితోనే 86 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్ర స్థాయిలో రెండు ఉత్తమ అవార్డులు సాధించామని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నెలపాటు మున్సిపల్ సిబ్బంది, బిల్ కలెక్టర్లు ఎంతో శ్రమించి రాష్ట్ర స్థాయిలో అత్యధికంగా ఆస్తి పన్ను వసూలు చేశారన్నారు. మున్సిపల్ పరిధిలో రూ.15.22 కోట్ల ఆస్తి పన్ను వసూలు లక్ష్యం కాగా రూ.12.65 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.2.56 కోట్లు వసూలు చేయాల్సి ఉందని, త్వరలోనే అవి కూడా వసూలు చేస్తామని పేర్కొన్నారు. ఉత్తమ అవార్డులు రావడంపై సిబ్బందిని అభినందించారు.

వేడుకలకు వేళాయె..

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన చిలుకూరు బాలాజీ ఆలయం

- 7న ఉత్సవాలకు అంకురార్పరణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- ఈ ఏడాదీ గరుడ ప్రసాద వితరణ లేనట్లే..


మొయినాబాద్ రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తిరుపతి చిలుకూరు బాలాజీ ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. వారంపాటు కొనసాగనున్న వేడుకలకు ఈ నెల 7 సోమవారం అంకుర్పారణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణోత్సవ మండపానికి సున్నం, రంగులు వేశారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రధానద్వారం ఎదుట కోనేరును సుందరీకరించారు. భక్తులకు సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

కార్యక్రమాల వివరాలు..

వారంపాటు కొనసాగనున్న ఆలయ బ్రహ్మోత్సవాలకు 7న సోమవారం సాయంత్రం సెల్వర్‌కుత్తు, పుట్టమన్ను తీసుకువచ్చి అంకురార్పణ చేస్తారు. 8న ఉదయం ధ్వజారోహణం, శేషవాహనం పూజలు నిర్వహిస్తారు. అనంతరం గరుత్మంతుడికి నైవేద్యం సమర్పిస్తారు. 9న గోప వాహనం, హనుమంతుడి వాహనం, 10న సూర్యప్రభ వాహనంతోపాటు సాయంత్రం శ్రీ వేంకటేశ్వర శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. రాత్రి 11గంటల నుంచి వేకువజాము వరకు ఈ తంతు కొనసాగుతుంది. ఇందుకోసం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపాన్ని అలంకరిస్తున్నారు. 11న వసంతోత్సవం, గజవాహనం, 12న కల్యాణం, ముమ్మార్తులకు పల్లకీ సేవ నిర్వహించి రాత్రికి రథోత్సవం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులు ఆశీనులై ఉండే రథాన్ని లాగితే శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. 13న మహాభిషేకం, అశ్వవాహనం, ఆస్థాన సేవ, దోప్‌సేవ, పుష్పాంజలి, 14న చక్ర తీర్థం, ధ్వజావరోహణంతో బ్రహోత్సవాలు ముగుస్తాయి.



ఏర్పాట్లు చేస్తున్నాం



బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. 8న ధ్వజరోహణం అనంతరం సంతానం లేని మహిళలకు అందించే గరుడ ప్రసాదం పంపిణీ ఈ ఏడాది లేదు. దీనిని భక్తులు గమనించాలి. గతేడాది భక్తుల తాకిడీ వల్ల తీవ్ర సమస్యలు ఎదురయ్యాయి. ఈ నెలలో బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత మే నెలలో ప్రతి శుక్రవారం దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించి ప్రసాదాన్ని పంపిణీ చేస్తాం. అన్ని శాఖల అధికారులు, చిలుకూరు గ్రామస్తులు ఉత్సవాలకు సహకరించాలి.

- సీఎస్ రంగరాజన్, ఆలయ ప్రధాన అర్చకులు

కోర్టు ఆదేశాలను పట్టించుకోని అధికారులు

నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): హైడ్రా, మున్సిపల్ అధికారులు కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి శుక్రవారం ప్రకటనలో ఆరోపించారు. పోచారం మున్సిపాలిటీ, కొర్రెముల సర్వే నంబర్ 739/ఎ లోని తన ఇంటి ముందు మున్సిపాలిటీ అధికారులు హైడ్రా అధికారుల ఆదేశానుసారం యుద్ధప్రాతిపదికన సీసీ రోడ్డు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. జనవరిలో అకారణంగా హైడ్రా అధికారులు గోడలు కూల్చివేశారని, దీనిపై హైకోర్టును ఆశ్రయించామని పేర్కొన్నారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు సూచించినప్పటికీ అధికారులు తమ పట్టా భూమిలో నుంచి సీసీ రోడ్డు వేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా, మున్సిపల్ అధికారులు కోర్టు ఆదేశాలను దిక్కరించి రోడ్డు వేయడంపై న్యాయపోరాటం చేస్తానని హెచ్చరించారు.

అన్నదాతలకు అండగా కాంగ్రెస్

- సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రైతు కుటుంబంలో పుట్టి, వ్యవసాయంపై పూర్తి అవగాహన ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి అన్నదాతకు అండగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆరుగురు మహిళా రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్ కల్టివేటర్లను పంపిణీ చేశారు. నియోజక వర్గంలోని మధురాపురం గ్రామానికి చెందిన లక్ష్మాపురం అక్కర, అల్వాల గ్రామానికి చెందిన శ్రీలత, కేశంపేటకు చెందిన యాదమ్మ, కడియాలకుంట తండాకు చెందిన ధనమ్మ, ఉత్తరాశిపల్లికి చెందిన మారు, చేగూరుకు చెందిన మాధవిలకు కల్టివేటర్లను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ రాజరత్నం, ఏఓలు నిశాంత్‌కుమార్, శిరీష, సురేష్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శోభ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ పాల్గొన్నారు.

ప్రచార ఉద్యమంతోనే ప్రజా చైతన్యం

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అబియాన్ ప్రచార ఉద్యమంలో జాతిపిత మహాత్మగాంధీ గొప్పతనం, రాజ్యాంగం అవసరాన్ని వివరిస్తూ ప్రజా చైతన్యం తేవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ శివారులోని ఎన్‌హెచ్-44 హోటల్‌లో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతిపిత గొప్పతనాన్ని, రాజ్యాంగ అవసరాలను, కాంగ్రెస్ నేతల త్యాగాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో మోస్ట్ బ్యాక్ వర్డ్ క్లాస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కార్యక్రమ కోఆర్డినేటర్ జైపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు అగ్గనూరి విశ్వం, బాల్‌రాజ్‌గౌడ్, రఘు నాయక్, వెంకట్‌రాంరెడ్డి, విశాల, శ్రీకాంత్‌రెడ్డి, చెన్నయ్య, నర్సింహయాదవ్, సుదర్శన్‌గౌడ్, కృష్ణారెడ్డి, వీరేశం, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.



ట్రాక్టర్ కల్టివేటర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఆరేళ్లలోపు చిన్నారులను 'అంగన్‌వాడీ'ల్లో చేర్పించాలి

ఫేస్ టు ఫేస్



- శాంతిరేఖ, సీడీపీవో, ఆమనగల్లు

ఆమనగల్లు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులను తల్లిదండ్రులు విధిగా అంగన్‌వాడీ కేంద్రాలలో పేరు నమోదు చేయించి చేర్పించాలని, ఆటపాటలు, కథలు, శాస్త్రీయ పరిజ్ఞానం, సృజనాత్మకతల ద్వారా చిన్నారులను పాఠశాలలకు సిద్ధం చేస్తారని, అంగన్‌వాడీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎల్.శాంతిరేఖ తెలిపారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు చెప్పారు.

ప్రశ్న : ఆమనగల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఎన్ని కేంద్రాలు ఉన్నాయి?

జవాబు : ప్రాజెక్ట్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో మొత్తం 232 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ప్రశ్న : ఆయా కేంద్రాల పరిధిలో ఎంత మంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలు నమోదయ్యారు?

జవాబు : ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు 4,262, మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలు 2,727 మంది ఉన్నారు. 802 గర్భవతులు, 814 మంది బాలింతలను నమోదు చేశాం.

ప్రశ్న : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారు?

జవాబు : పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పోషణ ఆరోగ్య విద్య, ఎఎన్ఎంల సహకారంతో టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒకపూట సంపూర్ణ భోజనమందిస్తున్నాం.

ప్రశ్న : పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఎలాంటి ఆహారమందిస్తున్నారు?

జవాబు : మూడేళ్ల లోపు చిన్నారులకు బాలామృతం, గుడ్డు, మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు నిత్యం మధ్యాహ్న భోజనం, బాలింతలు, గర్భవతులకు మధ్యాహ్న భోజనం గుడ్లు అందిస్తున్నాం.

ప్రశ్న : ఏమైనా పోస్టులు ఖాళీగా ఉన్నాయా?

జవాబు : ప్రాజెక్ట్ పరిధిలో 29 అంగన్‌వాడీ టీచర్ల పోస్టులు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ప్రశ్న : కొందరు కార్యకర్తలు సమయపాలన పాటించడం లేదని, కేంద్రాలు సరిగా తెరవడం లేదన్న ఫిర్యాదులున్నాయి?

జవాబు : అలాంటిదేమీ లేదు. కేంద్రాలు సరిగ్గా తెరవకపోయినా, సమయపాలన పాటించకపోయినా మా దృష్టికితెస్తే చర్యలు తీసుకుంటాం. ప్రాజెక్ట్ సమావేశాలతో పాటు కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ సమయ పాలన పాటించాలని టీచర్లకు సూచిస్తున్నాం.

'జెడ్పీ హాల్ ' పూర్తయ్యేదెప్పుడో?

- ఎనిమిదేళ్ల క్రితం పనులు ప్రారంభం
- జిల్లా పరిషత్‌లో నిధుల కొరతే కారణం!
- దృష్టి సారించని జెడ్పీ సీఈవోలు
- పాత భవనంలోనే మీటింగ్‌లు

యాచారం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఎనిమిదేళ్లుగా మండల పరిషత్ సమావేశ మందిరం అసంపూర్తిగా ఉన్నట్లు జెడ్పీ అధికారులకు తెలిసినా నిధులు విడుదల చేయలేకపోతున్నారు. సమావేశ మందిరం అసంపూర్తిగా ఉన్న విషయాన్ని ఇప్పటికీ ముగ్గురు సీఈవోలు పరిశీలించినా నిధులు మాత్రం విడుదల చేయలేకపోయారు. మండల పర్యటనకు వచ్చిన జెడ్పీ సీఈవోలు పిల్లర్లకే పరిమితమైన భవనం చూసి విస్తుపోవడం తప్ప.. భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించలేకపోతున్నారు. భవన నిర్మాణం ఎందుకు పూర్తి చేయడం లేదని వారు ఎంపీడీవోను ప్రశ్నించడం తప్పితే నిధులు విడుదల చేసి భవనాన్ని పూర్తి చేయించలేకపోతున్నారు. కాగా, ఏనిమిదేళ్ల క్రితం రూ.30లక్షల నిధులతో పిల్లర్లు వేసిన అనంతరం అధికారులు చేతులు దులుపుకున్నారనే విమర్శలున్నాయి. కాగా, భవనం పూర్తి చేయడంతో పాటు దానిపై మరో ఫ్లోర్ వేయడానికి రూ.70లక్షల వరకు నిధులు అవసరమని ఇంజనీరింగ్ అధికారులు



అసంపూర్తిగా జెడ్పీ సమావేశ మందిరం

చెబుతున్నారు. జిల్లా పరిషత్‌లో సాధారణ నిధులు లేకపోవడంతో భవన నిర్మాణం పూర్తి చేయించలేకపోతున్నట్లు సమాచారం. దీనిని పూర్తి చేస్తే దుకాణ సముదాయం ఏర్పాటు చేసి ఓ నలుగురికి ఉపాధి కల్పించడంతో పాటు రెండో అంతస్తులో సమావేశ మందిరం నిర్మించడానికి అప్పట్లో అధికారులు పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులకు నివేదించారు. నేడు ఉన్న సమావేశ మందిరం ఇరుకుగా ఉండడంతో ప్రత్యేక సమావేశ మందిర నిర్మాణం చేయాలని గతంలో అధికారులు నిర్ణయించి భవనం నిర్మాణం పనులు చేపట్టారు. నిధులు కేటాయించాలని గతంలో అప్పటి ఎంపీపీ సుకన్యబాషా సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తేవడంతో భవనం పూర్తిచేస్తామని అధికారులు హామీ ఇచ్చినా ఆచరణలో ముందుకు తీసుకెళ్లలేకపోయారు. జెడ్పీ సీఈవో స్పందించి భవన నిర్మాణం కోసం నిధులు విడుదల చేయాలని మండలవాసులు కోరుతున్నారు.

రూ.25లక్షలతో ప్రతిపాదనలు పంపాం



భవన నిర్మాణం పూర్తి చేయడానికి తాత్కాలికంగా రూ.25లక్షల నిధులు అవసరమని జెడ్పీ అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదల చేస్తే భవనం పూర్తి చేయడానికి వీలుంటుంది. ఇటీవల జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి పరిశీలించారు. త్వరలో భవనం పూర్తి చేయించడానికి చర్యలు తీసుకుంటున్నాం. భవనం పూర్తయితే పాత మీటింగ్‌హాల్‌ను ఇతర అవసరాలకు వీడుకోవడానికి వీలుంటుంది.

- నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో, యాచారం

పర్యాటక రంగం అభివృద్ధికి పెద్దపీట



ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ నిర్వాహకులు

ఆమనగల్లు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పురాతన ఆలయాల పునరుద్ధరణ, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆలయాల వద్ద భక్తులకు వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, కల్వకుర్తి మండలాల పరిధిలోని పలు ఆలయాల్లో జరిగే శ్రీరామ నవమి వేడుకల వాల్‌పోస్టర్లు, కరపత్రాలను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పలువురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ శాంతిస్థాపన, మానవాళి సన్మార్గ పురోగమనానికి దైవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. ప్రజాభీష్టానికనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందని చెప్పారు. పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధిలో రాజకీయాలకు చోటులేకుండా ప్రజలంతా పాలు పంచుకోవాలని కోరారు. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పథకాలు అందిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి అభివృద్ధికి మహర్దశ ఏర్పడిందన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలు ఉపేక్షించరన్నారు. నాయకులు భట్టు కిషన్ రెడ్డి, యాట నర్సింహ, కొండల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్ నాయక్, యాదగిరిరెడ్డి, బాబా, సురేందర్‌రెడ్డి, తాళ్ల రవీందర్, దారెడ్డి అంజన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కాసు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులున్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

కందుకూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా నేడు(శనివారం) కందుకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కందుకూరు, దెబ్బడగూడ, నక్కలబావి, కొత్తూరు వ్యవసాయ ఫీడర్ల పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 1:30 గంటల నుంచి సాయంత్రం 4:30గంటల వరకు రాచులూరు సబ్‌స్టేషన్ పరిధిలోని రాచులూరు, తిమ్మాపురం, తుర్కగూడ వ్యవసాయ ఫీడర్లు, లేమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సరస్వతిగూడ, బైరాగూడ, గూడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కటికపల్లి, బండమీదగూడూరు, గుమ్మడవెల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని కొలన్‌గూడ, మాదాపురం, బేగంపేట వ్యవసాయ ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లోని రైతులు, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

క్రైం కార్నర్

డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మొయినాబాద్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. విజయవాడకు చెందిన కుందుల శ్రీకాంత్ గురువారం రాత్రి బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అజీజ్‌నగర్‌లో విక్రయిస్తుండగా ముందుస్తు సమాచారంతో పోలీసులు అరెస్టు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద 17.5 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ పట్టుబడింది. కాగా, దాని విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని విద్యుత్ స్తంభం ధ్వంసం



మొయినాబాద్: ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సురంగల్‌లో గురువారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభం విరిగిపోయింది. దాంతో గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు స్పందించి శుక్రవారం మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించారు.

డూప్లికేట్ డాక్టర్లపై వైద్యశాఖ కొరడా

(5వ పేజీ తరువాయి)

పాటు మరో పీఎంపీ వైద్యుడు నిర్వహిస్తున్న క్లినిక్‌ను సీజ్ చేశారు. అలాగే క్వాలిఫైడ్ వైద్యులు నిర్వహిస్తున్న ఆస్పత్రులను కూడా తనిఖీ చేసి కొందరికి షోకాజ్ నోటీసులు జారీచేశారు.

ఆర్ఎంపీలు, పీఎంపీలు డాక్టర్లు కాదు..

దాడుల అనంతరం డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఆర్ఎంపీలు, పీఎంపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ డాక్టర్ అనే పదాన్ని వాడరాదని తెలిపారు. వారు కేవలం ప్రథమ చికిత్స కేంద్రం అనే బోర్డు మాత్రమే పెట్టుకోవాలి కానీ, ప్రజావైద్యశాల, వైద్యశాల, క్లినిక్‌లు అని పెట్టరాదన్నారు. అలాగే బెడ్‌లు ఏర్పాటు చేసి చికిత్సలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇక నుంచి అన్ని ఆస్పత్రులపై నిరంతరం నిఘా పెడుతామన్నారు. వచ్చే సోమవారం నుంచి వారం రోజుల పాటు షాద్‌నగర్ నియోజకవర్గంలో స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తామని చెప్పారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు అత్యవసర సమయంలో రోగులకు ప్రాథమిక చికిత్స అందించి... ప్రభుత్వ, లేదా స్పెషలిస్టు డాక్టర్లు నిర్వహించే ప్రైవేటు ఆస్పత్రులకు మాత్రమే సిఫారసు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ పరిధికి మించి వైద్యం చేయరాదని హెచ్చరించారు.

కొత్తూర్ పీహెచ్‌సీ డాక్టర్‌గా కల్పన

కొత్తూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పీహెచ్‌సీ నూతన వైద్యురాలిగా కల్పన పదవీ బాధ్యతలు తీసుకున్నారు. కాగా, జిల్లాలోని తలకొండపల్లి పీహెచ్‌సీ డాక్టర్‌గా పనిచేస్తున్న కల్పన కొత్తూర్‌కు డిప్యుటేషన్‌పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ హరికిషన్ పీజీ చదువు కోసం ఆయన కాకతీయ మెడికల్ కళాశాలకు వెళ్లారు.

టెన్త్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన

మాడ్గుల, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మోటివేషన్ ట్రైనర్ పులి కొండల్ కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. టెన్త్ తరువాత ఇంటర్మీడియట్‌లో ఏయే కోర్సు ఉంటాయి.. ఎందులో చేరాలనే తదితర విషయాలపై ఆయనే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీను, కాటమయ్య, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం



వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న, జొన్న పంట

షాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం కష్టపడి రైతన్నలు పండించిన పంటలను అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గురువారం కురిసిన వర్షానికి మండల పరిధిలోని కేశవగూడ గ్రామానికి చెందిన బీర్ల చెన్నయ్యకు చెందిన 3 ఎకరాల మొక్కజొన్న, 2 ఎకకాల జొన్న చేను నేలకొరిగింది. దాంతో రైతు దిగాలు చెందాడు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

సన్నబియ్యం పంపిణీ పేదలకు వరంలాంటిది

షాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : సన్నబియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్ అన్నారు. శుక్రవారం తాళ్లపల్లిలో సన్నబియ్యం పంపిణీ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నయ్య, నర్సింహులు, మండల యూత్ అధ్యక్షుడు సురేందర్, పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, యాదయ్య, మహేందర్‌గౌడ్, వేణు, మాణిక్యం, నర్సింహులు, బందయ్య, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు. అలాగే పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏఎంసీ డైరెక్టర్ తిప్పిశెట్టి కరుణాకర్ అన్నారు. కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తిప్పిశెట్టి సుదర్శన్, ఏర్పుల లింగం, వట్టెల లింగంయాదవ్, డీలర్ శ్రీనివాస్, కార్యదర్శి స్వరూప్ కుమార్, సూరం శ్రీనివాస్, బాల్‌రాజ్, సత్తయ్యన్నారు.

క్రీడలు.. వ్యక్తిత్వ వికాసానికి దోహదం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): క్రీడలు కేవలం పోటీల కోసం కాదని శారీరక ఆరోగ్యంతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని గురునానక్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ జీఎస్ కోహ్లీ అన్నారు. ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యా సంస్థలు, గురునానక్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఖేల్ మహోత్సవ్-2025ను ఘనంగా నిర్వహించారు. ముందుగా క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడా మహోత్సవమనేది విద్యార్థులు, అధ్యాపకుల మధ్య గురుశిష్యుల సంబంధాన్ని బలోపేతం చేయడమేగాక క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. గురునానక్ విద్యా సంస్థల ఎండీ డాహెచ్.ఎస్.సైనీ, డైరెక్టర్ డా.ఎస్.శ్రీనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

శంషాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ మండల పంచాయతీ వర్కర్లు శుక్రవారం ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందజేశారు. పంచాయతీ వర్కర్ల మండల కమిటీ సభ్యుడు పవన్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 19వ తేదీ నుంచి ఎప్పుడైనా సమ్మెలోకి దిగుతామన్నారు. లక్ష్మమ్మ తదితరులున్నారు.

శ్రీరామ నవమికి ఆలయాల ముస్తాబు



షాబాద్ : సీతారాంపూర్‌లోని సీతారాముల ఆలయం, ఇన్‌సెట్లో గర్భగుడి

నందిగామ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): : మండల పరిధిలోని దేవుని మామిడిపల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ముస్తాబైంది. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు భక్తుల కోసం అన్ని ఏర్పాటు పూర్తి చేస్తారు. స్వామివారి కల్యాణమంటపాన్ని ఎంతో సుందరంగా అలంకరించారు. 500 ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈమేరకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు చిలుకూరి రమాకాంత్ శర్మ, యజ్ఞ నారాయణ శర్మ, రామసత్యనారాయణ, రామకృష్ణ శర్మలు శుక్రవారం వెల్లడించారు.

షాబాద్ : మండల పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవాలు నేటి నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఉదయం ధ్వజారోహనం, రాత్రికి ఎదుర్కోళ్లు, 6న ఆదివారం ఉదయం 11.50 నిమిషాలకు కల్యాణం, రాత్రి 9గంటలకు గరుడసేవ.. రాత్రి 12 గంటల నుంచి పూల సేవ, రథోత్సవం, 7న సోమవారం చక్రతీర్థం నిర్వహిస్తుంచనున్నట్లు తెలిపారు. స్వామివారి ఉత్సవాలను తిలకించడానికి జిల్లాతో పాటు పక్క జిల్లాల ప్రజలు పెద్దసంఖ్యలో తరలివస్తారని తెలిపారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

షాద్‌నగర్ రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని కందివనం గ్రామ పంచాయతీలో గల పిట్టలగడ్డ తండాలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ అమ్మనాయక్ ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి, అంజనేయస్వామి విగ్రహం తో పాటు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చే శారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి తదితర ప్రముఖులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీరామ నవమికి భారీ బందోబస్తు

షాద్‌నగర్ అర్బన్ : శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం షాద్‌నగర్ శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ట్రాఫిక్ ఎస్సై కృష్ణయ్యతో కలిసి సందర్శించి, బందోబస్తు కోసం తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. శ్రీరామ నవమికి వచ్చే భక్తుల సంఖ్య, ఏర్పాట్లను తెలుసుకున్నారు. కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు అనుగుణంగా బందోబస్తును ఏర్పాటుచేస్తామని తెలిపారు. కళ్యాణోత్సవంతో పాటు శోభాయాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి పూర్తి సహకారం అందించాలని సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

శ్రీరామ నవమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాలకు హాజరుకావాలని పలు గ్రామాల భక్తులు



నందిగామ : సీతారామచంద్రస్వామి కల్యాణానికి ముస్తాబైన మంటపం



కడ్తాల్ : ఉప్పల వెంకటేశ్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించారు. శ్రీరాముని కల్యాణోత్సవంతో పాటు శ్రీరాము శోభయాత్రలో పాల్గొనాలని కోరారు. ఆదర్శమూర్తి సీతారాముల కల్యాణోత్సవాలతో పాటు శోభాయాత్రలను జరుపుకుని ఆధ్యాత్మిక భావనను విస్తరింపజేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో గురురాజారావు, రవికుమార్, బచ్చల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ రూరల్ : పూజల్లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, నాయకులు

ఆధ్యాత్మిక చింతనతో ఆనందమయ జీవనం

కడ్తాల్ : ఆధ్యాత్మిక చింతనతో ఆనందమయ జీవనం పొందవచ్చునని తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌లు అన్నారు. గాన్గుమర్ల తండాలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 6న నిర్వహించే శిఖర ప్రతిష్ఠ వేడుకల ఆహ్వానపత్రికను ఆలయ చైర్మన్ సేవ్యనాయక్, మాజీ సర్పంచ్ మోత్యనాయక్‌లు వారికి అందజేశారు. వేడుకలకు హాజరుకావాలన్నారు. సక్రు, హరి, ముఖేశ్, రాకేశ్, గోపి, శ్రీకాంత్, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్ ప్రమాణ స్వీకారం



యాదిలాల్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో న్యాయమూర్తి స్వరూప, బార్ అసోసియేషన్ సభ్యులు

ఆమనగల్లు, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమనగల్లు, కల్వకుర్తి బార్ అసోసియేషన్ల సభ్యులు, న్యాయ వాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్‌లు నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షునిగా ఆమనగల్లు మండలం కోనాపూర్‌కు చెందిన అండేకార్ యాదిలాల్, ఉపాధ్యక్షుడిగా ఎ.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దుడ్డు ఆంజనేయులు యాదవ్, సంయుక్త కార్యదర్శి ఎం.విజయ్‌కుమార్, కోశాధికారిగా కొప్పు కృష్ణ, లైబ్రేరియన్‌గా వస్పుల మల్లేశ్‌లు ప్రమాణ స్వీకారం చే శారు. అనంతరం యాదిలాల్ బాధ్యతలు చేపట్టారు. న్యాయవాదులు యాదిలాల్‌ను గజమాలతో సత్కరించి అభినందించారు. అనంతరం యాదిలాల్ మాట్లాడుతూ న్యాయ వాదుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి బార్ అసోసియేషన్ అభివృద్ధికి, కోర్టు నూతన భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పీపీ కార్తీక్, కోర్టు సూపరింటెండెంట్ మురళీధర్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్ రావు, వెంకట్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, జమీల్, జానకి రాములు, కృష్ణయ్య, మల్లేశ్‌గౌడ్, లక్ష్మణరాజు, గణేశ్ గౌడ్, సంతోష్, మల్లేశ్, దేవేందర్, శేఖర్, బీక్యానాయక్, సర్దార్ నాయక్, మురళీకృష్ణ, శ్రీనివాస్, ఆంజనేయులు, శిరీష్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధి చటాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్ఎం పద్మావతి తెలిపారు. ఇటీవల జరిగిన పరీక్షలో 8 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. శుక్రవారం టీచర్లు అభినందించారు.

పూడికతీత పనులు ప్రారంభం

కొత్తూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని కుమ్మరిగూడ శివారులో గల గోదుమకుంట చెరువులో పూడికతీత పనులను మున్సిపల్ ప్రజాప్రతినిధులతో కలిసి సెట్రిస్ ఆర్గనైజన్ సంస్థ తెలంగాణ మేనేజర్ అమర్, రాహుల్‌శర్మ, టెక్నికల్ ఇంజనీర్ స్వరూప్‌లు ప్రారంభించారు. దాదాపు 20ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో పూడికతీతతో పాటు, కట్ట ఎత్తు పెంచుతామని సంస్థ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్‌యాదవ్, పీర్లగూడెం గోపాల్‌గౌడ్, యాదయ్య, కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్‌బోర్డు బిల్లు ఆమోదాన్ని హర్షిస్తూ బీజేపీ నాయకుల సంబురాలు

ఆమనగల్లు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణకు లోక్‌సభ ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఎర్రవోలు శ్రీను, మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ నర్సింహ, లక్ష్మణ్, బైకని శ్రీశైలంయాదవ్, చెన్నకేశవులు, పాష, ప్రభాకర్, శ్రీను, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ర్యాంకర్‌కు సన్మానం



ఆమనగల్లు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 187 ర్యాంక్, మల్టీజోన్‌లో 92వ ర్యాంక్ ఆమనగల్లు గుర్రం గుట్ట కాలనీకి చెందిన కావటి మల్లేశ్ యాదవ్‌కు శుక్రవారం గుర్రం గుట్ట కాలనీ వాసులు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మల్లేశ్ యాదవ్, అతని తల్లిదండ్రులు కావటి యాదయ్య, పార్వతమ్మలను సత్కరించారు.